



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 5 జూన్ 2025 పేజీలు 11


ఘనంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## జన్మదిన వేడుకలు

- భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అధికారులు,ప్రజలు



**వికారాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 04):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆశీర్వదించారు.జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ,ప్రజలు, అధికారులు భారీగా తరలివచ్చి స్పీకర్‌కు పుష్ప గుచ్చాలు అందించి,శాలువలతో సన్మానిస్తూ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఎన్టీఆర్ చౌరస్తా,బీజేఆర్ చౌరస్తాలలో గజమాలలతో స్పీకర్ గడ్డం కుమార్ ను నాయకులు సత్కరించారు.వికారాబాద్ కు వన్నె తెచ్చిన నేత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అని పలువురు ప్రశంసించారు.వికారాబాద్ నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిండు నూరేళ్లు హాయిగా జీవించాలని,మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నాయకులు కోరుకున్నారు.ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి,ఆయా మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి : కలెక్టర్ ప్రతీక్ జైన్




**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (జూన్ 4):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. మిగతా 3లో

28 ఎకరాల దే వాదాయ భూములకు

# భద్రత ఏది...

## దేవాదాయ భూమిని సర్వే చేసిన హైడ్రా....



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 4): దేవాదాయ శాఖ భూములకు రోజు రోజుకి భద్రత లేకుండా పోతుంది. మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ సర్వే నెంబర్ 112 లో 11 ఎకరాల 3 గుంటలు, 116లో 13 ఎకరాల 25 గుంటలు, 125లో 3 ఎకరాల 27 గుంటల దేవాదాయ భూమి మొత్తం 28 ఎకరాల 25 గుంటలు ఉండగా ప్రైవేట్ వ్యక్తులు పెద్ద బిల్డింగ్‌లు నిర్మాణం చేశారు. 2016 నుండి కోర్టులో కేసు నడుస్తున్న రిజిస్ట్రేషన్‌లు చేస్తూ పోతున్నారు. మిగతా 2లో

ప్రభుత్వ పాఠశాలల్లో

## విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలి

- ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్(జూన్ 04):** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తునందున ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 3లో




## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 04) : శంషాబాద్ మండలం పరిధిలోని నర్కుడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన భూమి పూజ నిర్వహించారు. దీనిలో భాగంగా 85మంది లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెరవేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని అన్నారు. నిరుపేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని అన్నారు. మిగతా 2లో

## 28 ఎకరాల దేవాదాయ భూములకు

# భద్రత ఏది...



దాదాపు ప్రైవేట్ వ్యక్తులు నిర్మాణాలు చేసిన తరువాత సర్వేలు మొదలు పెట్టడం విడ్డూరం అని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకొని భూములను కాపాడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**మొదటిపేజీ తరువాయి...**

సబ్ రిజిస్ట్రార్. అయినా కూడా దేవాదాయశాఖలో పనిచేస్తున్న అధికారులు పట్టించుకున్న పాపాణ పోలేదు. చివరకు హైడ్రా వచ్చిన తరువాత బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. దేవాదాయ అధికారులు 28 ఎకరాల భూమిని







### బి జె ఎం సి లో మంచినీటికి బదులు మురుగునీరు సరఫరా పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో

## జలమండలి అధికారులపై మండిపడ్డ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్...



గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 04)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో మంచినీటికి బదులు మురుగునీరు సరఫరా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలానే జరిగిందని మళ్లీ మురుగునీరు సమస్య పునరావృతం అవుతుంది తెలిపారు. జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలకు ఏమన్నా హాని జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నప్పటికీ సకాలంలో నీటి సరఫరా కూడా చేయడం లేదని తెలిపారు. ఇప్పటికైనా జలమండలి శాఖ తీరు మారకుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఉన్నత అధికారులకు కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని అవసరమైతే హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు.



## ప్రతిభకలిగిన గ్రామీణ క్రీడాకారులకు ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలి

**– బిఆర్ఎస్ సుద్ధపల్లి గ్రామకమిటి అధ్యక్షులు శివకుమార్‌గౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): ప్రతిభకలిగిన గ్రామీణ క్రీడాకారులకు పాలక ప్రభుత్వాలతో పాటు ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలని బిఆర్ఎస్ సుద్ధపల్లి గ్రామకమిటి అధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ కోరారు. మాడ్గుల మండలం సుద్ధపల్లిలో గత మూడురోజులుగా నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి శివకుమార్‌గౌడ్, స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా మొదటి బహుమతి గెలుచుకున్న సుద్ధపల్లి బ్లాస్టర్స్ జట్టుకు శివకుమార్ గౌడ్ 10వేల రూపాయల నగదు బహుమతిని అందజేయగా ద్వితీయ జట్టుగా నిలిచిన సుద్ధపల్లి మాస్టర్స్ కు స్థానిక నాయకులు కొప్పుల శ్రీరాములుగౌడ్ 5వేల రూపాయల నగదుబహుమతిని అందజేశారు. అదేవిధంగా క్రీడాకారులకు స్థానిక నాయకులు పందుల మహేష్‌గౌడ్, సురేష్‌గౌడ్‌లు టీషర్టులను పంపిణీ చేయగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ క్రీడాజట్ల విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బహుమతులు, షీల్డ్‌లను సమకూర్చారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు శివకుమార్‌గౌడ్ విజేత జట్లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, తెలంగాణ ఉద్యమకారులు ఏర్పుల రాజ్‌కుమార్, క్రీడాకారులు, నాయకులు పందుల శ్రీకాంత్ గౌడ్, ఏట్టెల్లి శేఖర్, కొప్పుల భరత్ గౌడ్, కొప్పుల స్వామి గౌడ్, మిడిదొడ్డి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**మొదటిపేజీ తరువాయి...** పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ. 500000ల ఉచితంగా ఇవ్వడం చరిత్రలోనే మొదటిసారి అని వాటిని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తన్వీరాజు, మాజీ ఎంపీటీసీ గౌతమిఅశోక్, ఎంపీడీఓ మన్నీ, కాంగ్రెస్ నాయకులు జలపల్లి నరేందర్, శేఖర్ యాదవ్, మహేందర్, నీరటి రాజు, చంద్రారెడ్డి, ఆనంద్, గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సందర్శించిన ఇబ్రహీంపట్నం ఆర్డీఓ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా బుధవారం మాడ్గుల మండలం కొల్కులపల్లి, అన్నెబోయిన్‌పల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ఇబ్రహీంపట్నం రాజస్వమండలాధికారి అనంతరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అన్నెబోయిన్‌పల్లిలో తహసీల్దార్ వినయ్‌సాగర్, కొల్కులపల్లిలో నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్ ల ఆధ్వర్యంలో రైతుల నుండి స్వీకరించిన భూసమస్యల దరకాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొల్కులపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొనగా రైతుల నుండి పాస్‌బుక్‌లో పేరు మార్పిడి గురించి ఒక దరకాస్తు, సర్వే నెంబర్ మిస్సింగ్‌కు సంబంధించి రెండు దరకాస్తులు, విస్తీర్ణం సవరణకు 2 దరకాస్తులతో పాటు ఒక దరకాస్తు భూమి రకంకు సంబంధించి రైతులు అందజేశారు. అదే విధంగా అన్నెబోయిన్‌పల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పేరు మార్పిడి కొరకు ఒక దరకాస్తు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆయాగ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది శ్రీనయ్య, పి. యాదయ్య, విజయ, వెంకటేష్, సురేందర్, రవీందర్‌రెడ్డి, సందీప్, పెద్దయ్య ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు



ఆమనగల్లు, (జూన్ 04): భూభారతి రికార్డ్స్ ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ చట్టం 2025 లో భాగంగా రెవెన్యూ సదస్సును ఆమనగల్లు మండల తహసిల్దార్ లలిత ఆధ్వర్యంలో మండలంలోని కోనాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి 11 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి





మొదటిపేజీ తరువాయి...

బొంరాస్ పేట్ మండలం రేగడి మైలారం గ్రామంలో బుధవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ.. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలోని మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాల ఏర్పాటుతో ప్రతి రోజు ప్రతీ మండలంలోని రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబై నామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయి లో విచారణతో నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుం దని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భుభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం నాగిరెడ్డి పల్లి గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇం దిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదరులతో మాట్లాడుతూ విడతల వారిగా వచ్చిన డబ్బులు అకౌంట్లో జమ అవుతున్నాయా, ఇంటి నిర్మాణంలో ఏవైనా సమస్యలున్నయా, ఇసుక కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం బొంరాస్ పెట్‌లో రేషన్ షాపును పరిశీలించారు. మూడు నెలలకు సంబంధించి సన్న బియ్యం ఒకేసారి అందించేందుకు పక్కా ప్రణాలిక రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఐకేపి వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేర వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంబడి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఎస్ఓ మోహన్ బాబు, తహసిల్దార్ పద్మావతి, ఎంపిడిఓ వెంకన్న తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి...

బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విద్యా సంవత్సరం 2025 26 బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు మండల స్థాయి అధికారులు వారితో పాటుగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతిరోజు బడిబాట కార్యక్రమం లో చేపట్టాల్సిన అంశాల్ని వివరించారు. ప్రతి గ్రామంలో ఉన్నటువంటి ప్రతి బాల బాలికల ను పాఠశాలలో చేర్పించేటట్లు చర్యలు తీసుకుని బాల కార్మికులు మరియు బడిబయట పిల్లలు లేకుండా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు యొక్క నమోదును పెంచేందుకు తగిన చర్య లు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాల లో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠశాల విద్యార్థులతో కళకళలాడేలా చుట్టుపక్కల ఉండే పిల్లలు ఎక్కువగా పాఠశాలకు వచ్చే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాల న్నారు. బడిబాట కార్యక్రమం లో కూడా విద్యార్థు ల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్నటువంటి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలకు చేరి ఉన్నాయి, వీటన్నిటిని పాఠశాల ప్రారంభం నాడు అనగా ఈనెల 12 నాడు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. పాఠశాలలో మిగిలిపోయినటువంటి బియ్యం క్వాలిటీని పరిశీలించి వాటిని తిరిగి వాడటానికి అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. పిల్లల విద్యా ప్రమాణాలు పెరగాలంటే గుణాత్మకమైన విద్యతో పాటు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులలో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రోగ్రెస్ ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రైతు ఆత్మహత్య కుటుంబాలను అన్ని సర్టిఫికెట్‌లు ఆదార్,కుటుంబ సభ్యుల సర్టిఫికెట్, మరణ ధృవీకరణ సర్టిఫికెట్, కులం, ఆదాయ సర్టిఫికెట్‌లను జత చేస్తూ ప్రపోసే చేయగలిగితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హత కలిగి ఉంటారని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి ఆర్థిక సహాయం పొందే విధంగా దరఖాస్తుల స్వీకరించి ప్రతిపాదన రూపొందించాల న్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఇఓ రేణుక దేవి, ఎంపీడీవో ఎమ్మార్వో ఏపీఎంస్ మున్సిపల్ కమిషనర్లు, ప్రిన్సిపల్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్య పథకానికి ధరఖాస్తులు ఆహ్వానం

**– జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్. రాజేశ్వరి**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి,
మేజర్‌న్యూస్ (జూన్ 04):**
2025 విద్యా సంవత్సరానికి (స్ప్రింగ్ సీజన్) గాను, విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులకు (ముస్లిం, క్రిస్టియన్,సిక్కులు, జైనులు, బుద్దిస్ట్, మరియు పార్శీలు ) ముఖ్యమంత్రి విదేశీ విద్యాపథకం (సీయం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం) క్రింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్. రాజేశ్వరి పేర్కొన్నారు. డిగ్రీ (ఇంజనీరింగ్)లో 60% మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు మరియు పీజీ లో 60% మార్కులు వచ్చి డాక్టరట్ (పీహెచ్డీ) చేయాలనుకునే వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందగోరే విద్యార్థులు (01.01.2025 నుండి 30.06.2025 ) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులు. **అర్హత కల్గిన దేశాలు:** అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మని, జపాన్, సింగపూర్,న్యూజిలాండ్ మరియు సౌత్ కొరియా. ఇతర సందేహాల కొరకు సెల్ నం :7993357103-8978964132 లకు కార్యాలయము పనివేలలో సంప్రదించాలన్నారు.



# ప్రభుత్వ ఐటీఐల్లో ప్రవేశాలు ప్రారంభం

- **ఆల్వాల్ ఐటీఐలో 13 ట్రేడుల్లో చేరికలకు అవకాశం**
- **ఐటీఐ ప్రిన్సిపాల్ పి.శంకరయ్య**



**మేడ్చల్,జిల్లా ప్రతినిధి,
మేజర్ న్యూస్ (జూన్,04):**
మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వ ఐటీఐ ఆల్వాల్ ప్రిన్సిపాల్, కన్వీనర్ పి.శంకరయ్య బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆల్వాల్ ఐటీఐలో ఈ సంవత్సరం 13 విభాగాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్స్‌మాన్ సివిల్, వెల్డర్, ఫ్యాషన్ డిజైన్ & టెక్నాలజీ, సోలార్ టెక్నీషియన్ అండ్ ఎలక్ట్రికల్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ & డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్స్డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీ&సీ మ్యాచింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ తదితర ట్రేడులు ఉన్నాయి.

పదో తరగతి లేదా ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులు. ప్రవేశానికి ఆశించే అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.మొదటి విడత దరఖాస్తుల గడువు జూన్ 2 నుండి జూన్ 21 వరకు ఉండనుంది.

**వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు:**
98491 88346, 86393 43045, 81858 46115 ఈ సందర్భంగా అల్వాల్ ఐటీఐ ప్రిన్సిపాల్ మరియ కన్వీనర్ పి శంకరయ్య మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ, భవిష్యత్తు ఆధునిక సాంకేతిక విద్యతో నిర్మించుకోవాలని,ప్రయోజనకరమైన ప్రభుత్వ ఐటీఐ కోర్సుల్లో చేరి ఉత్తమ ఉద్యోగావకాశాలను పొందాలని ఆయన కోరారు.

# నేడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 04):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని కుల్కచర్ల మండల కేంద్రం లోని రైతువేదిక భవనంలో నిర్వహించ నున్నట్లు ఏఓ వీరాస్వామి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాల యం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తల ఆధ్వ ర్యంలో రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చెప్పారు.

# కార్యకర్తలకు ఆపత్కాలంలో అండగా ఉంటాం

**మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు**



పరామర్శిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 04):**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కాకి చెన్నయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు.

ఈ విషయం తెలుసుకున్న కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు బుధవారం బాధితుడిని పరామర్శించారు. అనంతరం పరిగి ఎమ్మెల్యేడాక్టర్ రామ్మోహన్ రెడ్డితో నిమ్స్ వైద్యులతో మాట్లాడించి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు అంబదాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండు బాలరాజు పాల్గొన్నారు.

# మా శవాల మీద గోశాల కట్టండి...

-ఎన్నికె పల్లి గ్రామస్తుల ఆంధోళన -మా భూములు గుంజుకుంటే మా బ్రతుకు ఎలా భూమినే నమ్ముకొని ఉన్నాం

-పెట్రోల్ పోసుకొని ఇక్కడే చస్తాం - కానీ భూములు ఇవాం ఎన్నికె పల్లి గ్రామస్థుల ఆవేదన







మొయినాబాద్ మేజర్ న్యూస్( జూన్ 4) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల ఎన్నికె పల్లి రెవెన్యూ లో సర్వే నెంబర్ 180 లోని 99.14 ఎకరాల భూమి లో గోశాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు,గ్రామస్తులు బుధవారం ఆంధోళన చేపట్టారు. భూముల వద్ద కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బుధవారం రైతు ట్రాక్టర్ తో భూమిని దున్నుతుండగా పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. దీంతో రైతులు గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఏడు దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నామని ఈ భూములు ఎవరికి ఇవ్వబోమని, బలవంతంగా గుంజుకుంటే ఇక్కడే చస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో పేదల భూములను గుంజుకొని పెద్దలకు కట్టబెడుతున్న ప్రభుత్వం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాడిగళ్ళ భాస్కర్ ఆరోపించారు.ఎన్నికపల్లి గ్రామంలో ఆందోళన చేపడుతున్న రైతుల వద్దకు సిపిఎం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. ఆందోళన చేస్తున్న రైతుల పోరాటానికి మద్దతుగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో ఉన్న పెద్దలకు ఈ యొక్క భూములను కట్టబెట్టడానికి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం భూ సేకరణ చేయాల్సివస్తే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలతో చర్చించాల్సిన అవసరం ఉంటుందనీ గుర్తు చేశారు.కానీ అధికారులు చట్ట విరుద్ధంగా భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మనుషుల కంటే గోషాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు. దీనిపై రైతులు చేపట్టే పోరాటానికి సంపూర్ణ మద్దతుగా ఇస్తామని ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశముల ఆంజనేయులు మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని విలువైన భూములపై ప్రభుత్వం కన్ను పడిందని అందుకే పేదల భూములను గుంజుకోవడానికి చూస్తుందని అన్నారు. గోశాలను ఏర్పాటు చేసుకోవాలంటే నల్లమల అటవీ ప్రాంతంలో చాలా భూమి ఉందని అక్కడ ఈ గోషాలను ఏర్పాటు చేసుకోవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికేపల్లి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గోశాల భూముల నిర్వాసితులతో చర్చలు జరిపిన ఆర్డీవో చంద్రకళ తహసిల్దార్ గౌతమ్ కుమార్

మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఎంకేపల్లి రెవిన్యూలో సర్వే నం. 180లో 99.14 ఎకరాలు భూములు కోల్పోతున బూనిర్వాసితులతో తాసిల్దార్ కార్యాలయంలో చేవెళ్ల ఆర్డీఓ చెంద్రకళ మొయినాబాద్ తహసీల్దార్ గౌతంకుమార్ చర్చలు జరిపారు గోశాలకు కేటాయించిన భూములు ఇవ్వడం కుదరదు వేరే ఏమైనా ప్రతిపాదనలు ఉంటే లిఖితపూర్వకంగా పంపాలని వాటిని ప్రభుత్వానికి పంపించి ఏమైనా న్యాయం చేసేలా ఆలోచిస్తారని ఆర్డిఓ చంద్రకళ అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసిపి కిషన్ మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలకు ప్రజల మద్దతు ఉంటుంది : బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి



కందుకూరు, మేజర్న్యూస్ ( జూన్ 04): ప్రజా సమస్యలను ప్రశ్నించే గొంతుకలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఆనేగౌని అశోక్ గౌడ్‌లు అన్నారు. రెండు సంవత్సరాల కిందట గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుచకుండా బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తూ ఫాంహౌజ్ పరిమితమయ్యాడని నిరసిస్తూ కేసీఆర్‌ను ప్రశ్నిస్తే నాటి మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయించారని ఆవేదన చెందారు. బీజేపీ నాయకులను అణిచి వేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారని అన్నారు. బుధవారం మహేశ్వరం కోర్టులో నిజాయితిపరులుగా కోర్టు గుర్తించి కేసు కొట్టి వేయడం జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంతో పాటు, కందుకూరు మండల ప్రజలు తగిన గుణంపాఠం చెపుతారని వెల్లడించారు. అశోక్, అంజిరెడ్డి,సురసాని భూమిరెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డిల నిజాయితికి నిదర్శనంగా తీర్పు రావడం సంతోషాన్ని వ్యక్త పరిచారు.

# ప్రైవేట్, కార్పోరేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి




చేవెళ్ల, మేజర్న్యూస్ (జూన్4) : చేవెళ్ల డివిజన్ వ్యాప్తంగా ఎటువంటి అనుమతి లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ స్కూళ్ల, కార్పోరేటు స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నడుపుతున్న యజమాన్యంపై క్రిమినల్‌కేసులు పెట్టాలని పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈవో ఎంఐఎస్‌కి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేష్‌లు మాట్లాడుతూ.... ఎటువంటి అనుమతులు లేనటువంటి ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్న యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్నేషనల్ పేరుతో అనుమతులు లేనప్పటికి, స్కూల్ యొక్క పేరు రికగ్నైజేషన్ ఒకటి ఉంటే స్కూల్ పేరుకు చివరన ఇంటర్నేషనల్‌స్కూల్ అని తగలేసి తల్లిదండ్రులను, విద్యార్తులను మోసం చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు ఆశోక్ తదితరులు ఉన్నారు.

## లోకో వాకో లైవ్ మ్యూజిక్ ఎమ్మెల్యే సబితకు ఆహ్వానం



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 04):గచ్చిబౌలి వేదికగా ఈనెల ఏడవ తేదీన జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన లోకో వాకో లైవ్ మ్యూజిక్ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి నిర్వాహకులు అధికారిక ఆహ్వానం అందించారు. బుధవారం నాడు క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానిర్వాహకురాలు పావని రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఇతర ప్రముఖులు ఆమెను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగీత అభిమానులకు అద్భుత అనుభూతిని అందించబోయే ఈ లైవ్ ఈవెంట్ కు ప్రముఖ కళాకారులు సంగీత దర్శకులు హాజరవుతారని పావని రెడ్డి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

★బాధితుడు శివారెడ్డికి ఒక లక్ష 500 రూపాయల చెక్కు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 04): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో 9వ డివిజన్లో నివసిస్తున్న సామ శివారెడ్డికి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని భారత రాష్ట్ర సమితి నాయకులు స్థానిక శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకురాగా ఆమె ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,00,500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర్ మాజీ సర్పంచ్ యెల్చలా సుదర్శన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య, 27వ డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కొండ విజయకుమార్ యాదవ్, దండు యాదయ్య, బి. శ్రీరాములు, తెలంగాణ ఉద్యమకారులు రామోజీ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రేడ్ లైసెన్సు లు జారీ




మహేశ్వరం,మేజర్ న్యూస్ (జూన్04): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మూడవ రోజు తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలో కమర్షియల్ బిల్డింగ్స్ షాప్స్ ను గుర్తించి బుధవారం కమిషనర్ వాణి అధ్వర్యంలో నూతన ట్రేడ్ లైసెన్సులు జారీ చేశారు. మున్సిపల్ లోని మంఖాల్‌లో విధీ కుక్కలను గుర్తించి స్టెరిలైజేషన్ చేసి, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. 15వ వార్డులో శిథిలవస్థలో ఉన్న ఇండ్లను కూల్చివేశారు.ఈ కార్యక్రమంలోటిపిఓ వెంకట్ రఘునాథ్,ఏఈ గుణాకర్, మల్లేష్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రశాంత్ , వార్డు అధికారులు, సానిటేషన్ జవాన్స్ పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యామైన విద్య

★ టీఎస్‌యూటీఎఫ్ మండల అద్యక్షులు డాక్టర్ ఎండీ అజ్మత్ ఖాన్ పిలుపు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 04) : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్‌యూటీఎఫ్ మండల అద్యక్షులు డాక్టర్ ఎండీ అజ్మత్ ఖాన్ బుధవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇటీవల జిల్లాలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం, ఉదయం రాగి జావ, ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు, నోటు పుస్తకాలు ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయుల చేత బోధన ఉంటుందని కావునా గ్రామాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ప్రోత్సహించాలని కోరారు.

# భూ సమస్యలపై వెంటనే స్పందించాలి



రెవెన్యూ సదస్సులో రైతుల వినతులపై సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్..

▸ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ▸ సోమారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన అదనపు కలెక్టర్ ▸ రెవెన్యూలో పారద ర్శకతకు సదస్సులు ఉపయుక్తం - అధికారులు రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,04):**
రైతుల భూ సమస్యల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, వెంటనే స్పందించి వారికి భరోసా కల్పించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు.జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సుల భాగంగా సోమారం గ్రామానికి వచ్చిన అదనపు కలెక్టర్, అక్కడి నిర్వహణను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.
రెవెన్యూ రికార్డుల నిర్వహణలో ఈ సదస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. దరఖాస్తులను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేసి, సంబంధిత డాక్యుమెంట్లను జతచేయాలని పేర్కొన్నారు. అర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించి, అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని చెప్పారు.
ప్రభుత్వ భూములపై ఎక్కడైనా ఆక్రమణలు ఉన్నట్లు తెలిస్తే తగిన చర్యలు తీసుకోవాలని, భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం కూడదని అధికారులను హెచ్చరించారు. ప్రతి దరఖాస్తుదారుడికి రశీదు ఇవ్వాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మంత్రి అసెంబ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలపిన పెద్దేముల్ మండల నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 04)ః**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లి స్పీకర్, వికారాబాద్ జిల్లా మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు జన్మదినం సందర్భంగా వికారాబాద్‌లోని నివాసంలో బుదవారం పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండూరు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సమక్ష్యంతో మార్యద పూర్వకంగా కలసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డకింది ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువ నాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి , పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, వికారాబాద్ జిల్లా మహిళ మాజీ అధ్యక్షురాలు శోభరాణి, పీసీసీ మైనార్టీ కార్యదర్శి రియాజ్, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరక్టర్ ఉప్పరి మల్లెశం, తట్టెపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు శంకర్ నాయక్, నాయకుడు బంద్యప్పతో పాటు తదితరులు పాల్గోని జన్మదినం సందర్భంగా పుష్పగుచ్చం అందచేసి జన్మదిన శుభకాంక్షలు తెలియచేశారు.



తెలంగాణ అసెంబ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలసుతున్న పెద్దేముల్ మండల నాయకులు

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

◆ ప్రభుత్వ పాఠశాలలో కేజీ తరగతులు ప్రారంభించాలి ◆ టీఎస్ యూటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం ◆ టీఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్




**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 04):**
తెలంగాణ రాష్ట్రంలో బడి ఈడు గల పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి నాణ్యమైన విద్య పొందాలి ఫీజుల వారం తగ్గించుకుందాం అనే సంకల్పంతో టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు బుధవారం మధ్యాహ్నం 2:00 గం"లకు కుల్కచర్ల మండలానికి రావడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యా వ్యాపారం విచ్చలవిడిగా ఉందని పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించాలని ఆకాంక్షతో తల్లిదండ్రులు ప్రైవేటు బడుల వైపు మొగ్గ చూపుతున్నారని వాటిని ప్రైవేటు విద్యాసంస్థలు సొమ్ము చేసుకుంటున్నారని చదువుల నాణ్యతలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యా సం లేదని నీకే సర్వేలు వెల్లడించాయని ప్రైవేటు విద్యా వ్యవస్థలు తల్లిదండ్రులను మభ్యపెడుతున్నా రని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టమని తెలియజేశారు.మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ అనేక పోరాటాలు నిర్వహించిందని ఫలితంగా ఇంగ్లీషు మీడియం ప్రారంభించిందని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు అంటే కేజీ తరగతులు ఏర్పా టు చేయాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రత్నం, ముత్యప్పా, కృష్ణ వేణి మండల ప్రధానకార్యదర్శి వెంకటేష్, చౌడా పూర్ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ అజ్మత్, రాములు, బాలకృష్ణ, బసప్ప, నర్సిములు, శ్రీనివాస్, కృష్ణ, బాలు, యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్‌లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జన్మదిన వేడుకలు



ధారూర్,మేజర్ న్యూస్ (జూన్ 4):
బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లొళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్,యువజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఆఫీస్,యాత్ర గౌడ్,చంద్రమౌళి,పోటరి చెన్నయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దారు డీఎస్ రజిని



కొర్రెముల రెవెన్యూ సదస్సులో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దారు డీఎస్ రజిని.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 04) : భూ బాధితులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఘట్‌కేసర్ తహసీల్దారు డీఎస్ రజిని తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెములలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని భూ బాధితులను అర్జీలను స్వీకరించారు. భూ సమస్యలున్న వారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కొర్రెములలో 68 అర్జీలు స్వీకరించామని, ముఖ్యంగా పీవోబీ తొలగించుట గురించి, మ్యుటేషన్స్, విస్తీర్ణ సవవరణలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అధిత్యా, అర్ఐ కావ్యారెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం...

## సీనియర్ ఉద్యమకారులు అఫ్జల్ ఖాన్



**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్04)**అన్నదానం మహాదానం అని సీనియర్ ఉద్యమకారులు మహమ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. అఫ్జల్ ఖాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి బుదవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు కూడా పలువురికి అన్నదానం చేయడం జరిగిందని అన్నారు. అన్నదానం చేయడం ఆనందంగా ఉందని, ఇదే ఆనందం తృప్తి ఈ ఫౌండేషన్‌కు సహాయం చేసే వారికి కూడా ఉంటుందని, సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు బాసటగా ఉంటే మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేయడానికి వీలుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్‌తో పాటు పి.నర్సింహారెడ్డి, మహమ్మద్ నిసార్, అహ్మద్ ఖాన్, అహ్మద్ అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల పల్లిలో ప్రజల వద్దకే రెవెన్యూ అధికారులు

- రైతుల మేలు కోసమే భూ భారతి.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు.
- కష్టాలను తీర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- గ్రామ అజమ్ పటేల్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:5): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో ఘనంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ తప్పులు చేసి నందుకే ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, భూ భారతి చట్టం ద్వారా అందరి రైతుల దగ్గర కు తీసుకెళతామని అని ఆయన అన్నారు. అనంతరం స్థానిక గ్రామ రైతు అజమ్ పటేల్ మాట్లాడుతూ మా గ్రామానికి వచ్చిన మండల రెవెన్యూ అధికారులు మహేందర్ గౌడ్, నరేందర్, రామస్వామి, యాదయ్య. వెంకటేష్. ప్రవీణ్ కుమార్. పద్మా. లకు ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన చెప్పారు. మా గ్రామంలో ఈ రోజు అధికారులకు 44. దరఖాస్తులు వచ్చాయి అని ఆయన అన్నారు. గ్రామ రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి. తగిన



న్యాయం చేయాలని ఆయన కోరారు. %అ%. ఈ కార్యక్రమంలో మాజీ జ్వెటీసీ రాములు. బంగారు అంజయ్య. మాజీ ఎం పి టి సి పిట్ట రజిత వెంకటయ్య. అబుదుల్ ర జా క్. పిట్ట రత్తయ్య. మాల రాములు. గొల్ల బాలయ్య. రేస్ మల్లయ్య. బంగారు నారాయణ. పిట్ట డానియల్. గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక అనుమతులివ్వాలి

★లబ్ధిదారులు ఇసుక తెచ్చుకునేందుకు అనుమతులిచ్చేలా చూడాలని ఆర్డీఓ అనంతరెడ్డిను కోరిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నందున స్థానికంగా ఉన్న వనరుల ద్వారా ఇసుక తెచ్చుకునేందుకు అనుమతించాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డిని కోరినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులంతా నిరుపేదలే కాబట్టి దూరప్రాంతాల నుండి ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను తెచ్చుకోలేరని, స్థానికంగా ఉన్న వనరుల ద్వారా ఇసుకను తెచ్చుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత గడువులో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుంటారని ఆర్డీఓకు వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక అనుమతులిచ్చేలా తహసీల్ధార్‌కు సూచిస్తానని తెలిపినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ధరణి పోర్టల్ మూలంగా గత పదేండ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలన్నింటికి పరిష్కారం చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు. యేండ్ల కాలంగా రైతులు తమ సమస్యల పరిష్కారానికి మండల, డివిజనల్, జిల్లా స్థాయిల్లో దరకాస్తులు చేసుకొని ఽకార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారానికి నోచుకోని సమస్యలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులతో నేరుగా అధికారులే రైతుల వద్దకు చేరుకుని పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు బికెఆర్ తెలిపారు. మాడ్గుల మండలంలో ఈనెల 11వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులంగా సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బచ్చుకుంటకు హద్దులు గుర్తించి అక్రమణదారుల నుండి కాపాడాలి

తాజా మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్




కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 04): చెరువు కుంటకు సరిహద్దులను గుర్తించి అక్రమ దారుల కపాడాలని తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ రెవెన్యూ సదస్సులో తాహసీల్దార్ గోపాల్‌కు వినతిపత్రం అందించారు. బుధవారం మండలంలోని బాచుపల్లిలో బచ్చుకుంట సర్వేనంబర్ 8 లో సుమారు 9 ఎకారాలు ఉంటుందని అన్నారు. చుట్టు ఉన్న రైతులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి చెరువుకు సరిహద్దులు గుర్తించాలి. దీనితో 22 సర్వేనంబర్‌లో 8 ఎకరాలు ఉందని, ముస్లీం కబ్రాస్తాన్ కూడా అక్రమణకు గురి అవుతుందని వీటి రెవెన్యూ అధికారులు కాపాడాలని శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో తామస్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించని హోటళ్లపై చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 4) : ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ అధ్వర్యంలో పట్టణంలోని పలు హోటళ్ళు వాణిజ్య సముదాయాలను కమిషనర్ శంకర్ మున్సిపాలిటీ సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. శుభ్రత ప్రమాణాలు పాటించని హోటళ్ల కు వాణిజ్య సముదాయాలకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు, ఉండి రెన్యూవల్ చేయని వారికి నోటీసులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.రేనివల్స్ చేసుకొని వారంవెంటనే చే సుకోవాలని ఆదేశించినట్లు కమిషనర్ శంకర్ పేర్కొన్నారు. స్వచ్ఛతా నియమాలు పాటించకపోతే ఇకముందు ప్రజారోగ్యం దృష్ట్యా వాటిని సీజ్ కూడా చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడితే ఉపేక్షించేది లేదని. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని అన్నీ వాణిజ్య సముదాయాల యజమానులు విషయాన్ని గ్రహించాలని కమిషనర్ కోరారు.

# తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం

★మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 04):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ మీర్ పేట్ పరిధిలోని 40, 41వ వార్డులను కాలనీవాసులకు తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి కాలనీవాసులు తడి పొడి చెత్త పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్త హానికరమైన చెత్తను వేరువేరుగా స్వచ్ఛ ఆటోలకు ఇచ్చుటకు ప్లాస్టిక్ సంచుల వాడకం తగ్గించుటపై అవగాహన కల్పించిన కమిషనర్ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జ్ఞానేశ్వర్ తెలిపారు.అదేవిధంగా నివాస గృహాలలో ఉన్నటువంటి వ్యాపార అనుమతులు లేని షాపులను గుర్తించి వాటికి పనులను సవరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మాజీ కార్పొరేటర్లు ఎన్విరాన్మెంట్ సిబ్బంది టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వార్డు అధికారులు పారిశుధ్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,కాలనీవాసులు స్వయం సహాయ బృందాలు పాల్గొన్నారు.

# అల్మాస్ గూడ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు

★ మొత్తం హుండీలో 1,75,921 రూపాయలతో కానుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 04): అల్మాస్గూడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కొనసాగింది. మొత్తంగా 1,75,921 భక్తులు వారి కానుకల రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామిడి రాజిరెడ్డి ఆర్ సుభాష్ రెడ్డి పగడాల మురళి హైమావతి మల్ రెడ్డి నరసింహారెడ్డి మణికాంత్ రెడ్డి రామిడి దేవేందర్ రెడ్డి అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీని సన్మానించిన డా.వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్4) : చేవెళ్ల పార్లమెంట్‌సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి ఏదాది పూర్తవుతున్న సందర్భంగా బుధవారం భారతీయ జనతా పార్టీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం అందించారు. ఏడు కొండల వెంకటేశ్వరుని ఆశీస్సులు ఎంపీ కుటుంబానికి, చేవెళ్ల ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందిన పండ్ల వ్యాపారి సరస్వతి అంజయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారి కుమార్తె నిఖిత (19) చదువు మానేసి ఇంట్లోనే ఉంటుంది. అయితే ఈ నెల 2న ఉదయం 6 గంటలకు సరస్వతి తన కుమార్తెను ఇంట్లోంచి కూరగాయల మార్కెట్ కు వెళ్ళింది. అనంతరం తిరిగి వచ్చేసరికి తన కుమార్తె ఇంట్లో కనిపించలేదు. దీంతో తన కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేక పోయింది. అయితే తన కుమార్తెను జల్పల్ల, మద్దిరెడ్డిపల్లికి చెందిన లడ్డు అనే వ్యక్తి తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానిస్తూ, సరస్వతి అంజయ్య పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్
# మెతుకు ఆనంద్ జన్మదిన వేడుకలు



బంటారం,మేజర్ న్యూస్ (జూన్ 04): బుధవారం నాడు బంట్వారం మండల కేంద్రంలో, వికారాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు, మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి అనంతరం వికారాబాద్ నుండి అనంతగిరి దేవాలయం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికై వికారాబాద్ చరిత్రలో ఎమ్మెల్యేగా ప్రతి గ్రామాన్ని ప్రతి వీధిని సందర్శించిన ఖ్యాతి డాక్టర్ మెతుకు ఆనంద్‌కు దక్కుతుందని, మీతో నేను కార్యక్రమంతో ప్రతి పల్లెను తట్టి

- కేక్ కట్ చేసిన మండల నాయకులు
- ప్రజా ప్రతినిధిగా ప్రతి పల్లెను తట్టిన ప్రజా నాయకుడు డామెతుకు ఆనంద్
- బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపూరం శ్రీనివాస్

సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి ప్రతి మనిషికి గుర్తుండి పోతుందన్నారు, ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం ఎన్నికై ప్రజల కోసం పనిచేసిన ప్రజానాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్ రాబోయే రోజుల్లో మళ్లీ ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ మండల ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు ఖాజా పాషా, ప్రధాన కార్యదర్శులు మబ్బు రాజు, బి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు నర్సిములు, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, సుధాకర్ గౌడ్, ఎర్ర ఆనంతి, ఖలీమ్ పాషా, ఏలియా, లాజ ర్, నర్సిములు, మౌలానా, అశోక్, సుదర్శన్, ఖదీ ర్, శ్రీకాంత్, నరేష్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వోసీ శారదా యాత్ర ఘట్కేసర్‌కు చేరిన వైభవం

- బైక్ రైడర్లకు ఘన స్వాగతం - జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించిన వైయస్సార్
- దేశభక్తిని చాటిన యాత్ర... 'ఆపరేషన్ సిందూర్' విజయానికి ఘన నివాళి

**ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్,04):**
దేశ ఐక్యత, సైనికుల సాహసానికి గౌరవంగా, కేరళ నుంచి ఎల్వీఓసీ లోని శారద పీఠం వరకు సాగుతున్న బైక్ యాత్ర ఘట్కేసర్‌లోని ఆర్వీకే వద్దకు నిన్న సాయంత్రం చేరింది. ఈరోజు ఉదయం అక్కడి నుంచి బీజేపీ నేతలు జెండా ఊపి యాత్రను మరలా ప్రారంభించారు.
వివరాల్లోకి వెళితే...'చలో ఎల్వోసీ - శంకర టూ శారదా యాత్ర' పేరుతో ప్రారంభమైన ఈ యాత్ర దేశవ్యాప్తంగా విశేషంగా ఆకర్షణ కల్గిస్తోంది. 100 మంది బైక్ రైడర్లు పాల్గొంటున్న ఈ మహా ప్రయాణం ఘట్కేసర్‌లోకి ప్రవేశించగా స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ నివాసానికి బైక్ ర్యాలీ చేరగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ యాత్రను ఉద్దేశించి వై.యస్.ఆర్ మాట్లాడుతూ - "దేశ గౌరవాన్ని చాటుతూ ప్రయాణిస్తున్న వీరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.



భారతదేశ భద్రత కోసం ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ప్రత్యేక ధన్యవాదాలు", అని పేర్కొన్నారు.ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన ప్రతీకార చర్యల్లో భాగంగా జరిగిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా కొనసాగుతుండటంపై గర్వాన్ని వ్యక్తం చేసిన వైయస్సార్, భారత త్రివిధ దళాలకు అభినందనలు తెలిపారు. ఈ యాత్ర దేశవ్యాప్తంగా దేశభక్తిని పెంపొందించే ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# పెద్దేముల్ భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ...

- ఆత్మూర్‌లో - 79, జనగాంలో -10, మొత్తం 89 ఆర్జీలు
- తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్





పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 04):
భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. బుదవారం రెండవ రోజు పెద్దేముల్ మండల ఆత్మూర్, జనగాం గ్రామాలల్లో తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్‌లు వారి బృదంచే రెవెన్యూ సదస్సును నిర్వహించారు. జనగాం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 10 ఆర్జీలు వచ్చాయని డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్‌లు తెలియచేశారు. అందులో పెండింగ్ సక్షేషన్ - 3 , మిస్సింగ్ సర్వేనెంబర్‌లు 0 4, డీఎస్ పెండింగ్ - 2, నేమ్ కరెక్షన్ - 1తో మొతం 10 ఆర్జీలు వచ్చాయని. ఆత్మూర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో 79 ఆర్జీలు వచ్చాయని అందుల్లో మిస్సింగ్ సర్వే - 21 , డీఎస్ పెండింగ్ -1 , సక్షేషన్ - 16, ఆదర్స్ -29, అసైండ్ ల్యాండ్ పిర్యాదులు -12. మొత్తం రెండు గ్రామాలల్లో 89 ఆర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్‌సులు తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ రిచర్డ్స్ సైమాన్, శ్రీనియర్ అసిస్టేంట్ శ్రీనివాస్‌గౌడ్, జూనియర్ అసిస్టేంటులు అవినాష్, రమేష్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, రికార్డు అసిసేంట్ మహేష్, హరీష్, ఆనంతలక్ష్మి, భూ భారతి కంప్యూటర్ ఆఫరేటర్ ముస్తాఫ, సిబ్బంది వెంకటయ్య, లింగప్ప, లక్ష్మన్, వెంకటయ్య, నర్సప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన తమ సమస్యలను భూ భారతి ద్వార వెంటనే పరిష్కరించాలని పలు గ్రామాల రైతులు కోరారు.

# మలేరియా వ్యాధిని నిర్మూలించాలి

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట రమణ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వై. వెంకట రమణ

**వికారాబాద్‌జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ ( జూన్ 04):** మలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట రమణ పేర్కొన్నారు. బుధవారం మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జిల్లాలోని పారామెడికల్ సిబ్బంది మరియు ల్యాబ్ టెక్నీషియన్‌లు, సబ్ యూనిట్ ఆఫీసర్ లకు, మలేరియా మాసోత్సవం జూన్-2025 సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా డిఎం అండ్ ఎచ్ఓ డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ... మలేరియా వ్యాధిని నిర్మూలించడానికి సమయం ఆసన్నమైనదని, దీనిలో భాగంగా ర్యాలీలు, మీటింగులు, వాట్సాప్ మెసేజ్ లు, చిన్న చిన్న వీడియో క్లిప్స్ వంటి మాద్యమాలను ఉపయోగించి మలేరియాపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యముగా దోమలు నిలువ నీరు, మూతలేని మంచినీటి సంపులు, మురికి నీటి కుంటల ప్రాంతం లలో మాత్రమే గుడ్లు పెడతాయి అవి పెరిగి పెద్దవి అయి ఇంటి లోపలకి ప్రవేశించి ఆరోగ్యవంతులను కుట్టినప్పుడు తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోధవ్యాధి, వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. వ్యాధికారక ఆడ ఎనాఫిలిస్ దోమ ఆరోగ్య వంతులను కుట్టినప్పుడు మలేరియా వ్యాధి వస్తుందన్నారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలన్నారు.

# గోనూర్ రెవెన్యూ సదస్సులు 13 దరఖాస్తులు

- రైతుల నుండి విశేష స్పందన
- తాసిల్దార్ సింగ్



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 4:-**
తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ పేర్కొన్నారు బుధవారం తాండూరు మండల పరిధిలోని గోనూరు గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు గోనూరు గ్రామం నుండి రైతుల నుండి 13 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు డాక్యుమెంట్లు లేని వాళ్ళు పూర్వపు తప్పులు పడిన వాటికీ సంబంధించినవి సరి చేసుకోవాలని సూచించారు రైతుల రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను శూన్యంగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం



యాలాల మేజర్ న్యూస్:(జూన్ 4) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో లబ్ధిదారులకు వరి,జొన్న,కంది విత్తనాలు పొలంలో పరిశోదన నిమిత్తం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా సునీత, వ్యవసాయ అధికారిణి,ఏఈ వోలు,రైతులు పాల్గొన్నారు.

# అర్ధ రాత్రి గోవుల అక్రమ రవాణ

◆ 100 డైల్‌కు పిర్యాదు చేసిన యువకులు ◆ పోలీసులు ఆలస్యం కావడంతో అడ్డుకోబోయిన యువకులపై దాడికి ప్రయత్నం ◆ అలసు సూత్రదారి ప్రభుత్వ అధికారిగ అనుమానాలు


ఫైల్ ఫోటో

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 04):** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో అర్ధ రాత్రి వేళ గోవుల అక్రమ రవాణ జరుగుతుందని తెలసుకున్న యువకులు అడ్డుకోబోయారు. 100 డైల్‌కు ఫోన్ చేసి అడ్డుకోవాలని పిర్యాదు చేశారు.పోలీసులు వచ్చె వరకు పరారయ్యారు.గోవులను అక్రమ రవాణ చేస్తున్న పలువురు వ్యక్తులు అడ్డుకోబోయిన యువకులపై దాడికి యత్నించారు. అ విషయమై యువకులు పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌తో పాటు తాండూరు డీఏస్పీకి లిఖిత పూర్వంకంగా పిర్యాదు చేశారు. బాదితులు– పోలీసులు తెలపిన సమాచార ప్రకారం పెద్దేముల్ మండల నాలుగు కిలో మీటర్ల దూరంలోని జనగాం గ్రామ శివారుల్లో ఓ అటవి శాఖ అధికారికి ఫాంల్యాండ్ ఉంది.అక్కడి నుండి గోవులను అక్రమ రవాణ జరుగుతుందని ఫోన్ ద్వార పలువురు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తలకు సమాచారం అందచేశారు.దీంతో యువకులు జనగాం గ్రామానికి చేరుకున్నారు.ఓ డీసీఎంలో గోవులు ఉండటం గమనించి 100కు ఫోన్ చేశారు. వెంటనే గోవులను అడ్డకోవాలని పిర్యాదు చేశారు. అక్కడికి పోలీసులు వచ్చె వరకు గోవులతో ఉన్న డీసీఎంను వెళ్ల నీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేయగా, డీసీఎం ముందు, వెనుకాల ఉన్న రెండు వహణాల్లో ఉన్న కొంత మంది కర్రలు, రాడ్లు పట్టుకోని ఉన్నారు.గోవుల డీసీఎంను అడ్డుకబోతే వారు దాడికి ప్రయత్నించారు. దీంతో కొంత మంది యువకులు పారిపోగ గోబ్బురు రాములు అనే యువకుడు వారికి దొరకిపోయాడు. రాములుపై రాడ్లు, కర్రలు చూయించి భయపెట్టి పక్కకు తోసివేశారు.దీంతో వారు డీసీఎంలో గోవులను తీసుకోని వెళ్లిపోయారు. దీంతో యువకులు పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌తో పాటు తాండూరు డీఏస్పీకి పిర్యాదు చేశారు. జనగాం గ్రామ శివారుల్లోరి ఒ అటవి శాఖకు చెందిన ప్రభుత్వ అధికారి ఫ్యాంల్యాండ్ నుండి గోవులు అక్రమ జరిగిందని, గోవుల అక్రమ రవాణాకు ఆ అధికారి సూత్రదారి అయిఉంటారని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.గోవులను అక్రమ రవాణ చేసిన వారితో పాటు అందుకు సహకరించిన, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కోన్నారు.

ఈ విషయమై తాండూరు డీఏస్పీ బాలకృష్ణరెడ్డిని వివరణ కోరగా గోవుల అక్రమ రవాణ, యువకులపై దాడికి యత్నం జరిగిన పిర్యాదు అందిందని చెప్పారు.కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అసెంబ్లీ స్పీకర్‌కు బర్త్ డే "విశేష్ " చెప్పిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని

## పలువురు నేతలతో కలిసి స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే


స్పీకర్‌కు విశేష్ చెపుతున్న ఎమ్మెల్యే

**తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 4)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా బుధవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పీకర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తాండూరు ప్రాంతం కు చెందిన పలువురు నేతలతో కలిసి స్పీకర్ కు విశేష్ చెప్పారు స్పీకర్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రుద్రారం మైపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, నర్సిరెడ్డి, రాములు, శోభ రాణి, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ జెండాకు అవమానం... చూడకుండానే సెల్యూట్



**బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 04):**
రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని తల్లకిందులుగా ఎగరవేసి జాతీయ పతాకానికి అవమానం చేశారు. జెండా కు సెల్యూట్ చేశారు కానీ, జెండా ముందు ఫోటో దిగేందుకు ఉన్న శ్రద్ధ జాతీయ జెండాపై లేకపోవడం విడ్డూరం. అందరం మేధావులు అనుకున్న అతిగా మేధావులై తలకిందులుగా ఎగరవేసి, జాతీయ జెండాకు అవమానించినట్లు పలువురు అనుకుంటున్నా రు. జెండా తల్లకిందులు అని లెబరు లూగీ హళ్ళు చెప్పిన్న ఫొటోలకు పొజులిచ్చారు. ఈ వార్త ఆలస్యంగా వెలుగులోకి రావడం మీర్ పేట్ కాంగ్రెస్ నాయకులకు అందరికీ అర్ధమైందిన్నీ అనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు ఉన్నారు.

# భూసమస్యలను పరిష్కరించడానికే రెవిన్యూ సదస్సులు

## టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి


చిన్న తూఫ్రా రెవిన్యూ సదస్సులో మాట్లాడుతూన్న చల్లా నర్సింహ్మారెడ్డి

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్4):** రైతుల భూసమస్యలను శాశ్వత పరిష్కరం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన భూభారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామ్ని తెలంగాణ అర్బన్‌ఫైనాన్స్ ఆండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి తెలిపారు. బుధవా రం మండలంలోనితూఫ్రాఖుర్దు (చిన్నతూఫ్రా) గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ... రెవిన్యూ సంబంధిత భూసమస్యలపై దరఖాస్తూలు స్వీకరించి వీలైనంతవరకు అక్కడిక్కడే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. భూభారతి చట్టంలో అక్రమార్కులకు తావులేదని, భూసమస్యలు తీరుతాయని అన్నారు.భావితరాలకు సమస్యలు రాకుండా రైతులకు సమస్యలు తీర్చే విధంగా రూపొందించడిందని తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ నవత ఆర్ఐ స్వర్ణకుమారి, సినియర్ ఆసిస్టెంట్ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ కల్పన,వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శి లక్ష్మిదేవి, నాయకులు ఆవుల యాదయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడురాజు గొల్లూరి, గ్రామ శాఖ అధ్యక్షుడు అదిల్, అశోక్, అంజయ్య, చంద్ర య్య, పాండయ్య,రాఘవేందర్, మిస్కిన్,అర్చన నాయక్, పంత్యానాయక్, నవీన్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తగాడి ఈశ్వర్ ఆధ్వర్యంలో రక్తదానం

**వికారాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 04):** తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తగాడి ఈశ్వర్ ఆధ్వర్యంలో మద్గుల్ చిట్టెం పల్లి గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కొత్త గాడి ఈశ్వర్ మాట్లాడుతూ యువత 36 మంది రక్తమును గవర్నమెంట్ హాస్పిటల్ వికారాబాద్‌కి డొనేట్ చేశామని గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి రక్తదానం ఇవ్వడం ఎంతో గర్వకారణమని జన్మదిన వేడుకల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు యువత స్ఫూర్తితో తీసుకొని ముందుకెళ్లాలని ప్రజలకు ఉపయోగపడే పనులు ఏమి చేసినా ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని ఆయన అన్నారు. శాసనసభాపతి స్ఫూర్తితో యువత మరిన్ని సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటారని ఆయన చూపిన బాటలో నడిచి ఆయన వెన్నంటే ఉండి ఆయన ఆశయ సాధ కోసం రుచి చేస్తామని వారు అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో యువతకు పెద్దపీట వేసి యువత ఐక్యత కోసం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్, కొత్త గాడి అనంతరాములు, రమేష్,



రామకృష్ణారెడ్డి, నర్సింలు, చాకలి రాములు, బాబు పటేల్, లాలయ, జంగయ్య, జాఫర్ పల్లి రాములు, శ్రీనివాస్ మరియు గ్రామంలోని నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒయాసిస్ ఫర్టిలిటీ జనని యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 04):** శంషాబాద్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాల మైదానం వద్ద ఒయాసిస్ ఫర్టిలిటీ వారి ఆధ్వర్యంలో మెగా మొబైల్ ఫర్టిలిటీ క్యాంప్ జనని యాత్రను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడా మట్లాడుతూ... సంతానం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న దంపతులకు వైద్య నిపుణులు ద్వారా పలు రకాల సౌకర్యాలు, టెస్టులు ద్వారా వైద్య సదుపాయం అందించడం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి మంచి అవకాశాలు అందివచ్చిన అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే యాదయ్య



**నవాబ్ పేట్,మేజర్ న్యూస్ (జూన్ 04):**
మండల పరిధిలోని ఆయ గ్రామాల ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య. పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కార్యాలయం అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏకమామిడి, మాదిరెడ్డిపల్లి,మైతాబ్ ఖన్ గూడ,ఎల్లకొండ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెద సొంత ఇంటి కల సహకారం అవుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. లోపు నిర్మించు కోవాలని దశాల వారిగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుంద న్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అమరను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్లు విద్యుత్ ఇందిరా మహిళలు అలాగే రాజీవ్ యువవి కాసం లాంటి పథకం అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి యామిని నెరవేస్తుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు అలాగే గ్రామాల నుంచి పోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తానాని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, మాజీ ప్రజా ప్రతినిధులు మల్లారెడ్డి, రావు గారి వెంకట్ రెడ్డి, రంగారెడ్డి, దేవయ్య,రఫీ, ప్రభాకర్, కృష్ణ, ప్రకాశం, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు అనంతయ్య, యాదవ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం...

**మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న వజ్రేష్ యాదవ్

**శామీర్ పేట, మేజర్ న్యూస్(జూన్05):**
కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రంలోని నిరుపేదలకు అన్ని రంగాల్లో సరైన న్యాయం జరుగుతుందని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం తూము కుంట పురపాలక సంఘం పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....**
గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిదారులకు ఎటువంటి రేషన్ కార్డులు అందజేయలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందచేయడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తూముకుంట పురపాలక సంఘం కమిషనర్ వెంకట గోపాల్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, టి ఆర్ రవీందర్ గౌడ్, గట్టు ప్రదీప్ కుమార్, పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం...

**మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్**

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్04)**
ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం అని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఉద్దె మర్రి లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకి వెంకటేష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......
గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, నాయకులు నెమురి విష్ణు గౌడ్, దోసకాయల వెంకటేష్,శశిధర్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, గడ్డం రమేష్, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వజ్రేష్ యాదవ్

# మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి ఇకలేరు..

◆ గుండెపోటుతో హైదరాబాద్లో కన్నుమూత

◆ శామీర్పేటలో నేడు అంత్యక్రియలు



**షామీర్పేట, మేజర్ న్యూస్,( జూన్,4):**
బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగా రెడ్డి గుండెపోటుతో బుధవారం ఉదయం హైదరా బాద్లో మృతి చెందారు. హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కానీ చికిత్స ఫలించకపోవడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మాగం రంగారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన, పార్టీకి అంకితభావంతో పనిచేశారు. నేడు శామీర్పేటలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో మాగం రంగారెడ్డి మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,బీజేపీ రూరల్ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్,బీజేపీ నేతలు విక్రం రెడ్డి,ఏనుగు సుదర్శన్ రెడ్డి, తదితరులు ఆయన సేవలను గుర్తు చేస్తూ నివాళులు అర్పించారు. “ఆయన మరణం పార్టీకి తీరని లోటు,” అని ఈటల పేర్కొన్నారు.

# తట్టెపల్లిలో పట్టుబడ్డ 125 గ్రాముల గంజాయి

**– వ్యక్తిపై కేసు నమోదు**



మహ్మద్ మియాను అదుపులోకి తీసుకున్న పోలీస్‌లు.

**పెద్దెముల్ మేజర్ న్యూస్ (జూన్ 04)**: తట్టేపల్లి గ్రామంలో 125 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడ్డట్లు ఎక్సైజ్ ఎస్ఈ ఆదిశేష రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూర్, వికారాబాద్ టీమ్‌లు తట్టెపల్లి గ్రామంలో సోదాలు చేయగా మహ్మద్ మియా తండ్రి అబ్దుల్ రహమాన్ (52) గంజాయి కొని తెచ్చి సేవిస్తున్నాడు అనే సమాచారంతో అతని యొక్క ఇంటి పరిసర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. అక్కడ 125 గ్రాముల ఎండు గంజాయి లభించిందని తెలిపారు. గంజాయిని కలిగియుండుట, సేవించుట, ఇతరులకు అమ్ముట నిషేధం కావున మహమ్మద్ మియా పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో నిజాముద్దీన్ ఎస్ఐ, సిబ్బంది భీమయ్య, రవి కిషోర్, రవి కిరణ్, కుమార్, విష్ణు, శివ ప్రసాద్, హనుమంతు, ఆసిఫా బేగం, రాధిక,మహేందర్, సతీష్ లు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే దోహదం

**నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్ రాజ్**



**కొడంగల్,మేజర్‌న్యూస్(జూన్4):**
ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదపడు తుందని నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్ రాజ్ అన్నారు. స్థానిక నవీన ఆదర్శ పాఠశాలలో కరాటే మాస్టర్ జీ. సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కరాటే శిక్షణను ప్రారంభించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు, బాలికలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయ న్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు కరాటే శిక్షణ నేర్పించడంతో ఆత్మ రక్షణకు దోహద పడుతుందన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థికతోడ్పాటు

★ఒకేరోజు ముగ్గురు ఆడబిడ్డల వివాహాలకు హాజరై ఒక్కొక్కరికి రూ. 21వేల నగదు, పట్టుచీర, మంగళసూత్రాలు బహుకరించిన ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 04): కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికతోడ్పాటునందించి అండగా నిలిచారు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్. గతంలో ఏ స్వచ్ఛంద సంస్థ, ట్రస్ట్‌లు అందించని విధంగా మండలంలోని ఏ గ్రామం, తాండాలలో ఎవరికి ఆపద వచ్చినా అండగా తానున్నాని భరోసానిస్తూ తోచినవిధంగా ఆదుకుంటున్న జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ సేవలను మండల ప్రజలు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండలంలో బుధవారం ముగ్గురు పేదింటి ఆడబిడ్డల వివాహాలకు మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, నాయకులతో కలిసి హాజరైన ట్రస్ట్ చైర్మన్ ఒక్కొక్కరికి 21వేల రూపాయల నగదుతో పాటు మేనమామ కానుకగా పట్టుచీర, మంగళసూత్రం బహుకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళపల్లి వసంత, నర్సింహ్మ దంపతుల కుమార్తె ప్రజ్ఞ వివాహానికి హాజరైన మాజీ జడ్‌పిటిసి 21వేల నగదుతో పాటు పట్టుచీరను కానుక అందించారు. అనంతరం కేశమౌని యాదమ్మ, జంగయ్య దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి హాజరై 21వేల రూపాయల నగదు, పట్టుచీరను కానుకగా అందించారు. అదేవిధంగా మండల పరిధిలోని గుర్లకుంటతాండకు చెందిన ఆంగోత్ నాన్కు, రమేష్ దంపతుల కుమార్తె అఖిల వివాహానికి హాజరై 21వేల రూపాయల నగదుతో పాటు మేనమామ కానుకగా పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ అందజేశారు. అదే విధంగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మండల కేంద్రంలోని కేశమోని కుటుంబానికి, ఆముగోత్ కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున ఇద్దరి కుటుంబాలకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం నాయకులు హన్మ నాయక్, ఏఎంసి డైరెక్టర్ నరేష్, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్, రామచంద్రయ్య, మహేష్, నాయకులు అమృతం పాండు, మూడ బాలయ్య ,సురేష్, శ్రీను నాయక్ ,మోహన్, రవి, సిద్దిగారి వెంకటేష్, అంజి, శ్రీకాంత్, మూడ రవి ,రాఘువేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలీపై రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04): ప్రముఖ హాస్య నటుడు అలీని ఇటీవల జరిగిన బహిరంగ సభలో బూతులతో సంబోధిస్తు నటుడు రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలను జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అలీ పేద ముస్లిం కుటుంబం నుండి వచ్చారని, కాబట్టే రాజేంద్రప్రసాద్ ఇలాంటి హీనమైన వ్యాఖ్యలు మాట్లాడారని స్పష్టమవుతుందన్నారు. రాజేంద్రప్రసాద్ అహంకారి తాగిన మత్తులో ఇంగిత జ్ఞానం లేకుండా ప్రవర్తించారని, ఇటువంటి చర్య సినీ పరిశ్రమ గౌరవాన్ని కించపరుస్తుందని అన్నారు. అలీ సినిమా నేపథ్యంలో లేని నిరుపేద కుటుంబం నుండి తన అసాధారణ ప్రతిభ, కఠోర, శ్రమతో తెలుగు సినిరంగంలో ప్రతిష్టాత్మక స్థానం సంపాదించారన్నారు. రాజేంద్రప్రసాద్ చేసిన వాక్యాలు కేవలం అలీకి జరిగిన వ్యక్తిగత అవమానం కాదని, సమాజంలో సామాజిక, ఆర్థిక వివక్షతను పెంచే ఐక్యతను నాశనం చేసే దుశ్చర్య అని అన్నారు. ఆర్థికంగా బలమైన ప్రముఖ హీరోపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే ధైర్యం రాజేంద్రప్రసాద్ కు ఉండేదా అని ప్రశ్నించారు. రాజేంద్రప్రసాద్ అహంకార పూరిత ప్రవర్తన తీవ్రంగా ఖండిస్తున్నామని, రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆలీతోపాటు సమాజం మొత్తం ముందు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్ఫుద్దీన్ హమేద్ డిమాండ్ చేశారు.

## ఆదివాసి కాంగ్రెస్ మండలాధ్యక్షుడికి గిరిజన సంఘాల నాయకుల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): మాడ్గుల మండల ఆదివాసీ కాంగ్రెస్ (ఎస్టీ సెల్) అధ్యక్షులైన పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన జఠావత్ లాలునాయక్‌ను బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వివిధ తాండలకు చెందిన గిరిజన సంఘాల నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పల్గుతాండ మాజీ సర్పంచ్ మేరావత్ వసురాంనాయక్, కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, గిరిజన సంఘాల నాయకులు ఇంద్రావత్ రవినాయక్, లక్యానాయక్ తదితరులు లాలునాయక్‌ను శాలువాలతో సత్కరించి ఆదివాసీ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లాలునాయక్‌ను సత్కరించినవారిలో గిరిజన సంఘాల నాయకులు శ్రీనునాయక్, బానావత్ జగన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన పాలన అందించడానికి 100 రోజుల ప్రణాళిక : బి జె ఎం సి కమిషనర్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 04)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా బుధవారం బి జె ఎం సి కమిషనర్ బి. శరత్ చంద్ర కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో జరుగుతున్న అంనౌన్స్ మెంట్ ప్రక్రియను పరిశీలించి. తగు సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ. జి. యాదయ్య , శానిటేషన్ అధికారి. వెంకట్ రెడ్డి , సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఘనంగా ఏఐసిసి కార్యదర్శి జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా ఆధ్వర్యంలో ఆలిండియా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, టిపిసిసి డిలి మిటేషన్ కమిటి చైర్మన్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసున విష్ణునేత, యూత్ కాంగ్రెస్ అందుగుల గ్రామకమిటి అధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభానికి దరఖాస్తుల ఆహ్వానం






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 04) : ఆమనగల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో 2025 సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం తరగతులను ప్రారంభించడం జరుగుతుందని పాఠశాల ప్రత్యేక అధికారినీ పద్మజ్యోతి తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థినిలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు బైపీసీ, ఎంపీసీ గ్రూపులకు సంబంధించి ఈనెల 6 నుంచి దరఖాస్తు చేసుకోవాలని ఆమె వివరించారు. అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం లో గేస్ట్ టీచర్ గా బోధించడానికి డెమో ద్వారా తీసుకోవడం జరుగుతుందని ఆసక్తి ఉన్న అభ్యర్థులు పట్టణంలోని కేజీబీవీలో ఈనెల 6 నుంచి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బాటని, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులు బోధించాల్సి ఉంటుందని ప్రత్యేక అధికారి తెలిపారు.

## కుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేయొద్దు

★జల్ పల్లి ముస్లిం సోదరులకు మున్సిపల్ కమిషనర్, బాలాపూర్ సిఐ సూచన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):బక్రీద్ సందర్భంగా ఖుర్బానీ చేసిన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వెయ్యొద్దని జల్ పల్లి ముస్లిం సోదరులకు బాలాపూర్ సిఐ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ సూచించారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ప్లాస్టిక్ కవర్లను జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న ప్రతి ముస్లింల ఇంటికి అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు ఖుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. బక్రీద్ నేపథ్యంలో ఖుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేస్తే, వాటి ద్వారా దుర్వాసన చెంది తీవ్ర అనారోగ్యాలకు గురవుతామని, ముస్లిం సోదరులు జల్ పల్లి మున్సిపల్ పర్యావరణాన్ని కాపాడాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అలా కాకుండా ఖుర్బానీ చేసిన వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఖుర్బానీ చేసిన జంతు వ్యర్థాలను వేసేందుకు ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లను అందిస్తుందని, వాటిని మున్సిపల్ సిబ్బంది ముస్లిం సోదరుల ప్రతి ఇంటికి అందిస్తామన్నారు. వ్యర్థాలను రోడ్లపై వేయొద్దని, మున్సిపల్ తరఫున అందించిన కవర్లలో వేసి తాము సూచించిన ప్రదేశాలలోనే వేయాలని,ముస్లిం సోదరులందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎస్సై, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగిల్లలో యువకుడి అధృశ్యం – కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన మహ్మద్ మహమూద్ కుమారుడు ఎం.డి అబ్దుల్ రహమాన్ (21) బుధవారం ఉదయం నుండి ఇంట్లో ఎవరికి చెప్పకుండ బయటికి వెళ్ళి సాయంత్రం తిరిగి రాలేదని మహమూద్ పోలీసులకు ఫిర్యాదుచేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు అధృశ్యానికి గురైన యువకుడి ఎత్తు 6 అడుగులు, గుండ్రటి ముఖం, తెలుపు రంగులో ఉంటాడని, ఇంట్లోనుండి బయటికి వెళ్ళే సమయంలో బూడిదరంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు ఆచూకి తెలిసినవారు మాడ్గుల పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712662674కు గాని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నంబర్ 8712662365కు గాని సమాచారం అందించాలని సి.ఐ వేణుగోపాల్ కోరారు.

# మూడు నెలల రేషన్ బియ్యం జూన్‌లోనే పంపిణీ చేస్తున్న మోదీ ప్రభుత్వం

**సారా జగన్ బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి..**

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జూన్ 04):రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని ఈ నిర్ణయం.ఒక్క జూన్ నెలలోనే 3 నెలల రేషన్ బియ్యం ఇవ్వడం ఒక మోదీ ప్రభుత్వానికి సాధ్యం అని బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకాలి తీర్చేది కేంద్ర ప్రభుత్వమే రాబోయే ఆయన అన్నారు. వర్షాకాలంలో పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఒకేసారి 3 నెలలకు సరిపడ రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వానికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. .రాబోయే రోజుల్లో భారీ వర్షాలు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున రేషన్ బియ్యం పంపిణీ చేయడానికి రవాణా చేయడానికి ఇబ్బంది అవుతుంది అని ముందు చూపుతానే మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.జూన్ 1 వ తేదీ నుండి 30 తేదీ వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల బీజేపీ జిల్లా కార్యదర్శి సారా జగన్ హర్షం వ్యక్తం చేశారు.భారతదేశంలోని చిట్ట చివరి గ్రామన్నీ అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలిని తీర్చేది కేంద్రంలో ఉన్న మోదీ గారి ప్రభుత్వమే అనిఅన్నారు.



# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**▸ పుట్టపహాడ్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు, దరఖాస్తుల స్వీకరణ ▸ కుల్కచర్ల తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి**



దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 04):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించును ఒదని, భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి సూచించారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 20 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు.అనంతరం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ కాజా, రవి కుమార్ చారి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కుటుంబాలకు పిఎసిఎస్ అండగా ఉంటుంది

**కుల్కచర్ల పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 04):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు అండగా ఉంటామనికుల్కచర్ల పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్ అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామానికి చెందిన పాలెపల్లి అంజిలయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది. బుధవారంకుల్కచర్ల పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాలెపల్లి అంజిలయ్యకు కుల్కచర్ల సొసైటీ (పిఎసిఎస్) లో సభ్యత్వం ఉండటంతో 9వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్, కృష్ణయ్య, నర్సింహులు, హన్మం తు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల అభ్యున్నతికి ప్రధాని కృషి..

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్**

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 04):** పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో కృషి చేస్తున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ పేర్కొన్నా రు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్రమోదీ ఒకేసారి రేషన్ బియ్యం 3 నెలలకు ఇవ్వడం అభినందనీయమన్నారు. కరోనా కష్టకాలం నుండి మన తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఉచిత రేషన్ బియ్యం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద పేదలకు జూన్ నెల లో ఒకేసారి 3 నెల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ వలన పేదలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి కుల్కచర్ల మండల భారతీయ జనతా పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.



# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పరిగి కాంగ్రెస్ నాయకులు....



పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 04). తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ఆధ్వర్యంలో పరిగి పట్టణ కాంగ్రెస్ నాయకులు వికారాబాద్ పట్టణంలో స్పీకర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుడుముల యాదయ్య, 11 వార్డు ఇంచార్జి గణేమోని శ్రీనివాస్, నాయకులు పాలాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 24 వార్డులుగా మూడు చింతలపల్లి పురపాలక సంఘం: కమిషనర్ పవన్ కుమార్



డ్రాఫ్టును పురపాలక సంఘం నోటీసు బోర్డులో పెడుతున్న కమిషనర్ పవన్ కుమార్

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్04)**

మూడు చింతలపల్లి పురపాలక సంఘంలో విలీనమైన గ్రామాలతో కలిపి మొత్తం 24 వార్డులుగా పునర్విభజన చేయడం జరిగిందని కమిషనర్ పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....** పునర్విభజనలో భాగంగా మొత్తం 24 వార్డులుగా మూడు చింతలపల్లి పురపాలక సంఘం డ్రాఫ్ట్ ప్రతిపాదన తయారుచేసి, పురపాలక సంఘం కార్యాలయ ఆవరణంలో పెట్టడం జరిగిందని, డ్రాఫ్ట్ ప్రతిపాదనపై ఎలాంటి అభ్యంతరాలు, సలహాలు ఉన్న ఈ నెల 11వ తేదీలోపు వ్రాతపూర్వకంగా పురపాలక సంఘం కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

# విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా**



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 04):**

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ లో గల సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఒకటో సంవత్సరం పాలిటెక్నిక్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్- అప్ స్కిల్- రీస్కిల్ అనే మూల సూత్రాన్ని అనుసరించాలని, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యా సంస్థలు మత్తు పదార్థాలను నివారించేందుకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ హైడ్రాలిక్స్ వేల్పురి చక్రవర్తి, సంస్కృతి సంస్థ చైర్మన్ ఏవి రమణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ కే. కేశవరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**నేడు సబ్సిడీపై జనుము, జీలుగా విత్తనాల పంపిణీ**

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**▸ ఆగ్రో రైతు సేవ కేంద్రం డీసీఎంఎస్ కాంప్లెక్స్ తాండూర్ ▸ ఏవో కుమరయ్య**

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 4:- తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం 50% సబ్సిడీపై జనుము మరియు జీలుగ విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి తాండూరు మండలానికి 95 క్వింటాలను ప్రభుత్వం అందించిందని అందులో భాగంగా నేడు తాండూరు పట్టణంలోని ఆగ్రో రైతు సేవా సమితి డీసీఎంఎస్ ఆవరణలో నిర్వహించడం జరిగిందని తాండూరు మండల రైతులు తమరి యొక్క పాసుబుక్ ఆధార్ కార్డు, తీసుకొని వచ్చి కార్యాల యంలో టోకెన్ తీసుకొని వెళ్లి డీసీఎం ఆవరణలో ఉన్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని తాళ్లూరు మండల రైతులకు కోరడం జరుగుతుందని తాండూరు మండల వ్యవసాయ అధికారి కొమరయ్య ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

